వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 25 సెప్టెంబర్ 2023

## టిడిపి నాయకుల నిరసనకు జనసేన మద్దతు



ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

నారాచంద్రబాబు నాయుడు అక్రమఅరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు శివాలయం కూడలిలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో 12వరోజు జరుగుతున్న నిరాహారదీక్షలకు జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావంగా మద్దతు తెలిపారు. నేటి నిరాహార దీక్షలలో మద్దతు తెలిపిన ప్రొద్దుటూరు జనసేనపార్టీ కార్యక్రమాల కమిటీ సభ్యులు జిలాన్ బాషా, పత్తి శివకల్యాణరెడ్డి , సుంకర మురళి, యస్.నాయబ్ సోహెబ్, పొన్నతోట వెంకటేష్, తల్లమాపురం నొస్సం అశోక్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ సర్పంచ్ వెలువలి ప్రతాప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తలారి పుల్లయ్య, ఎర్రన్న, వద్ది బాలుడు, మాజీ శివాలయం చైర్మన్ పల్లాశంకర్ నారాయణ, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగ మునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, రామాపురం మాజీ కోఆప్షన్ మెంబరు బోనం గురివిరెడ్డి, నాయకులు కట్టమిది మోహనరెడ్డి,మైనార్టీ నాయకులు గఫార్ పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, సెప్టెంబర్ 24ప్రభాతవార్త:



మండలంలోని దిగువగొట్టివీడు గ్రామం, జంగంపల్లిలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం అన్ని దానాలకన్న గొప్పదన్నారు. అనంతరం వినాయక విమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న దోమలు



### కనిపించని చర్యలు
### వర్షపు నీటి కుంటలతో పెరుగుతున్న దోమలు
### కారణమవుతున్న నిరుపయోగ స్థలాలు
### దశాబ్దాలుగా ఖాళీగా ఉంచిన స్థలాల్లో దుర్గంధంపై నిర్లక్ష్యం
### అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నా పట్టించుకోరు
### చట్టం ప్రకారం చర్యలకు కూడా వెనుకాడుతున్న వైనం

అన్నమయ్య ప్రతినిధి సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో రోజురోజుకు దోమల బెడద ఎక్కువవుతున్నది. అయితే దోమల బెడద నివారణకు ఆయా పంచాయితీల అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు కూడా తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా ఉన్నాయి. కనీసం దోమల వ్యాప్తికి కారణమవుతున్న వాటిని కూడా పట్టించుకోవడం లేదు. అడపా తడపా పడుతున్న వర్షాలతో వాతావరణంలో మార్పులు, చేర్పులు చోటుచేసుకున్నాయి. ఎక్కడ పడితే అక్కడ వర్షపునీటి నిల్వలున్నాయి. దీంతో దోమల బెడద పెరుగుతూ పోతుంది. అయినా దోమల నివారణకు ఎలాంటి చర్యలు మున్సిపల్ అధికారులు తీసుకుంటున్న జాడ కనిపించడం లేదు. కనీసం దోమల ఉత్పత్తిని నివారించేందుకు వర్షపు నీటి నిల్వల్లో బైటెక్స్ మందులు చల్లడం, ఇతరత్రా దోమల ఉత్పత్తి నివారణ చర్యలపై దృష్టే కానరావడం లేదు. దీంతో గత కొన్ని రోజులుగా దోమల బెడద పెరుగుతూ పోతున్నది. వర్షపు నీటి నిల్వలతో అనా రోగ్య పరిస్టితులు జిల్లాలో ఎక్కువవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాతావరణ మార్పుతో రకరకాల అనారోగ్య సమస్యల తీవ్రత మొదలైంది. పారిశుద్ధ్య లోపం కారణంగా కూడా అంటు వ్యాధులు ప్రబలే పరిస్టితులు కనిపిస్తు న్నాయి. ఒకసారిగా ఉష్ణోగ్రత కూడా తగ్గి చలి తీవ్రత పెరుగుతూ పోతున్నది. అనారోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవా ల్సిన ఆరోగ్యశాఖ నిమ్మకు నీరెత్తిన చందంగా మిన్నకుంటుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ మాత్రం ప్రజలను చైతన్యపరిచేలా ఆరోగ్య చైతన్య యాత్రలపై దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరం. ఈ పరిస్థితిలో మార్పు రాకుంటే రానున్న రోజుల్లో అనారోగ్య పరిస్థితులు ముదిరి పాకాన పడే పరిస్టితులు లేకపోలేదు. వర్షాల కారణంగా కొత్తనీరు వచ్చి చేరుతున్నది. దీంతో క్లోరినైజేషన్ చర్యలు తప్పనిసరిగా కనిపిస్తున్నా అలాంటి చర్యలపై పంచాయతీలు కాని, మున్సిపాలిటీలు కాని దృష్టి పెట్టలేదు. జిల్లా పరిధిలో పిహెచ్‌సి సిబ్బంది గ్రామీణ ప్రాంతాలలో తరచూ తిరుగుతూ ప్రజలను ఆరోగ్యరీత్యా చైతన్యపరిచే చర్యలు చేపట్టాల్సి ఉంది. కనీసం తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా, అశుభ్రంగా ఉన్న ప్రాంతాలలో నివాసాలున్న వారిలో అవగాహనపరిచే చర్యలకు ఆరోగ్య సిబ్బంది శ్రద్ధ చూపేలా సంబంధిత ఆరోగ్య ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉండడం కూడా ఆరోగ్య సమస్యలు ఏర్పడేందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇలాంటి దుస్థితి జిల్లాలోని అనేక గ్రామాలలో ఉన్నట్టు తెలుస్తున్నా ఆరోగ్య శాఖాధికార్లు మిన్నకున్నారు. ఉన్న ఆరోగ్య కేంద్రాలు కూడా అన్ని గ్రామాలలోని పేదలకు అందుబాటులో లేని పరిస్థితులు కూడా ఆందోళన కలిగిస్తుంది. కనుక వాతావరణం లో రోజురోజుకు జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు వైద్య ఆరోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయితీ అధికార్లు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముందుగా దోమల నివారణపై దృష్టి పెడితే చాలా వరకు అంటు వ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు వీలవుతుంది. అయితే చాలా పంచాయతీలకు నిధుల సమస్య వెంటాడుతున్నది . ఈ కారణంగా పారిశుద్ధ్య పనులతో పాటు, దోమల నివారణకు వీలుగా ప్రత్యేక నిధులు మంజూరు చేయాల్సి ఉంది. ఈ నిధులు కేవలం పారిశుద్ధ్య పనులకు మాత్రమే ఉపయోగిం చుకునేలా ఆదేశాలతో నిధులు మంజురు చేయాల్సి ఉంది. ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతి నిధులు తక్షణం స్పందిం చాల్సి ఉంది. వర్షపు నీటికుంటలను తొలగించడం, బైటెక్స్ మందులు చల్లడం వల్ల, కాలువలలో వేస్ట్ ఆయిల్ చల్లడం లాంటి చర్యలతో దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

> అధికారులు విధులను సక్రమంగా నిర్వర్తిస్తే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అధికారులు విధులను సక్రమంగా నిర్వర్తించక పోవడం వల్లే నేడు సవాలక్ష సమస్యలకు కారణం. కనీసం ఆరోగ్యపరంగా సమస్యలు ఎదురవ్వకుండా చూడాల్సిన బాధ్యతను పంచాయితీ అధికారులను ప్రక్కనుంచితే కనీసం మున్సిపాలిటీ అధికారులు విస్మరిస్తుండడం వల్ల అన్నమయ్య జిల్లాలో ప్రజలు అనారోగ్య సమస్యలకు దగ్గరవుతున్నారు.

**- దోమల వ్యాప్తికి కారణమవుతున్న నిరుపయోగ స్థలాలు**

పట్టణ ప్రాంతాల్లో దశాబ్దాల నుండి ఖాళీగా స్థలాలను ఉంచి వేస్తుండడంతో చెత్తా చెదారం పేరుకుపోతూ దుర్గంధం వ్యాపిస్తూ అనారోగ్య పరిస్థితులకు కారణమవుతున్నాయి. ఇలాంటి ఖాళీ స్థలాల విషయంలో నోటీసులిచ్చి చర్యలు తీసుకోమని మున్సిపల్ అధికారులకు ఎన్నిమార్లు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నా ఈ విషయంలో అధికారులు ఏమీ ఎరగనట్టు ఎవ్వరు ఎటు పోతే మాకేమిటి అన్న చందంగా మిన్నకుంటున్నారు. ఇలాంటి వాటి విషయంలో మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకునే అవకాశమున్నా ఆ దిశగా మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించని కారణంగా పట్టణాలలో దశాబ్దాల పాటు ఖాళీగా స్థలాలను నిరుపయోగంగా ఉంచి వేస్తుండడం జరుగుతుంది. కనీసం నిరుపయోగంగా స్థలాలను ఉంచే యజమానులు ఈ స్థలాల కారణంగా పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు కూడా తీసుకోకపోతుండడం వల్లే దుర్గంధంతో పాటు, వీధుల రోడ్లు మూసుకుపోతుండడం, టైఫాయిడ్, మలేరియా లాంటి విషజ్వరాల లాంటి అనారోగ్య సమస్యలు స్థానికులు ఎదుర్కొంటుండడం జరుగుతుంది. ఖాళీగా స్థలాలను ఉంచడం వల్ల అంటురోగాలకు కారణమయ్యే దోమల బెడద ఎక్కువై అనారోగ్య సమస్యలు ఎక్కువవుతున్నాయి. ఒకొక్కమారు విష పురుగులు కూడా ఇలాంటి నిరుపయోగ స్థలాల కారణంగా స్థానికంగా ఉన్న ఇళ్ళలోకి వస్తునట్టు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




# నకిలీ ఎన్‌ఓసి డాక్యుమెంట్లతో రూ. కోట్లు స్వాహా

### పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఆర్‌డిఓ కార్యాలయ సిబ్బంది

పులివెందుల, సెప్టెంబరు 24, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన పులివెందులలో భారీ భూమాయ జరిగింది. జిల్లా కలెక్టరు దస్త్రంతో ఉన్న నకిలీ ఎన్‌వోసీలు కలిగిన చుక్కల భూములను రెగ్యులర్, అధికార పార్టీ నాయకులు, రెవెన్యూ అధికారులు, రిజిష్టర్ కార్యాలయ సిబ్బంది, కలెక్టరు కార్యాలయ సిబ్బంది అందరు కలిసి తలా పాపం తిలా పిడికెడు అన్న చందంగా భూమాయ చేసి వందల కోట్లు దండుకున్న సంఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని ఏడు ప్రాంతాలలోని భూములను ప్లాట్లుగా వేసి అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. ఈ భూస్కాంలో పలువురు రాజకీయ పెద్దలు ఉన్నట్లు సమాచారం. రెండు మూడు రోజుల క్రితమే రెవెన్యూ అధికారులకు తెలిసినా శనివారం సాయంత్రం పోలీసుస్టేషన్‌లో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది రియల్టర్‌పైన ఫిర్యాదు చేశారు. ఈ కుంభకోణంలో ఉన్న అందరిపేర్లు చెప్పినట్లు సమాచారం. అందరు కలిసి కలెక్టరు దస్త్రాన్ని ఫోర్జరీ చేసి ఎన్‌వోసీ వచ్చినట్లుగా చూపించి దాదాపు 35ఎకరాల భూమిని విక్రయాలు జరిపారు. దీంతో ప్లాట్లు కొనుగోలుదారులు అయోమయంలో పడ్డారు. పట్టణంలో 2022లో రెండు, 2023లో 10నకిలీ డాక్యుమెంట్లుతో విక్రయాలు జరిపారు. పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లె, చిన్నరంగాపురం, అహోబిళాపురం, వెల మవారిపల్లె, బాకరాపురం ప్రాంతాల్లోని సుమారు 35ఎకరాల భూమికి నకిలీ ఎన్‌వోసీలను పుట్టించి దాదాపు రరూ.100కోట్లు దాకా సొమ్ము చేసుకున్నారు. అధికారులు ఇచ్చిన వివరణలో నిందితులందరిపైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**తెలిసింది గోరంత.. తెలియాల్సింది కొండంత**

పులివెందులలో జరిగిన భూమాయ కేవలం బయటపడింది గోరంతే.. బయట పడాల్సింది కొండంత ఉంది. 2014 నుండి భూముల విలువ పులివెందులలో బాగా పెరగడంతో రియల్టర్లు, అధికారులతో కుమ్మక్కై వందల ఎకరాలు నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి విక్రయాలు జరిపి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నట్లు సమాచారం. రియల్టర్లు, రాజకీయ నాయకుల అండతో ఈ అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం. ఎంత మేరకు అక్రమాలు జరిగాయి అంటే బ్రాహ్మణపల్లె రోడ్డు పరిధిలో, పట్టణ శివార్లలో ఉన్న ఇరిగేషన్ కాలువలనే మాయం చేశారు. ఫిర్యాదులు చేసినా పట్టించుకునే నాథుడే లేరు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వదిలి భూ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

పులివెందులలో అధికార ప్రభుత్వ నాయకుల అండతో జరిగిన రూ.100కోట్ల భూ అక్రమాలకు పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకోవాలని, నిందితులను తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, నిందితులపైన చర్యలు తీసుకోకపోతే తెదేపా ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతామని తెదేపా పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు.

# కడపలో మహిళ దారుణ హత్య



### సహజీవనం చేసిన వ్యక్తే కాలయముడు
### సంఘటన జరిగిన 24 గంటల తరువాత వెలుగులోకి..
### పోలీసుల అదుపులో నిందితుడు

కడప క్రైం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తాటిచెర్ల లక్ష్మీ(45) అనే మహిళను ఆమెతో సహజీవనం చేసిన వ్యక్తే రోకలి బండతో తలపై కొట్టి దారుణంగా హత్య చేశాడు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. సంఘటన జరిగిన ఒకటిన్నర రోజు తరువాత ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిన్నచౌకు పోలీసులు మృతురాలి బంధువుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని ముద్దనూరుకు చెంది లక్ష్మీకి నారాయణ స్వామికి నవీన, సస్మిత అనే ఇద్దరు కుమార్తెలు సంతానం. నారాయణ స్వామి అనారోగ్యంతో కొన్ని సంవత్సరాల కిందట చనిపోయాడు. తాటిచెర్ల లక్ష్మీ తన ఇద్దరు కుమార్తెలకు మూడేళ్ల కిందట ఒకరికి తరువాత ఇటీవల 2వ కుమార్తెకు వివాహం చేసింది. పెద్ద కుమార్తె వివాహం అగిపోగానే లక్ష్మీ. కడపలోని ఎన్జీవో కాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని నివాసం ఉండేది. ఈ క్రమంలో బేల్దారి పని చేస్తూ జీవనం సాగిస్తున్న జమ్మలమడుగు చెందిన ఆవుల రామాంజనేయులతో లక్ష్మీకి పరిచయం పెరిగింది. అతనితో పాటు కూలి పనికి వెళ్తూ అతనితోనే సహజీవనం కొనసాగించింది. కొన్ని రోజుల నుంచి ఇద్దరు మనస్పర్థలతో గొడవపడేవాడు. నిందితుడు ఆవుల రామాంజనేయులు ఎలాగైనా లక్ష్మీ పీడ వదిలించుకోవాలని పథకం వేశాడు. ఈ క్రమంలోనే శుక్రవారం రాత్రి లక్ష్మీ ఉంటున్న ఇంటికి వెళ్లి ఆమె నిద్రకు ఉపక్రమించిన సమయంలో రోకలిబండతో దాడి చేసి దారుణంగా హత్య చేశాడు. ఎవరికంటా పడకుండా పరారయ్యాడు. మరుసటి రోజున శనివారం రాత్రి చుట్టుపక్కల మహిళలు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలాన్ని చిన్నచౌకు ఎస్సై రవికుమార్, హెడ్‌కానిస్టేబుల్ రామసుబ్బారెడ్డి, పోలీసు సిబ్బంది పరిశీలించారు. లక్ష్మీ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కడప రిమ్స్ మార్చురీకి తరలించారు. లక్ష్మీ కుమార్తె నవీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. మరో వైపు లక్ష్మీని దారుణంగా హత్య చేసిన నిందితుడు ఆవుల రామాంజనేయులును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# కడప రూరల్ సర్కిల్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య

### - ఆర్థిక సమస్యలే కారణమా..?

కడప క్రైం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:



సి.కె.దిన్నె మండల పరిధిలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఆదివారం విజయ రాముడు అనే కానిస్టేబుల్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు కడప నగరంలోని అక్కాయపల్లెలో నివాసం ఉంటున్నాడు. ఇతనికి భార్య భానుశ్రీ, కుమారుడు హర్షిత్‌లు ఉన్నారు. సి.కె.దిన్నె ఎస్సై అరుణ్‌రెడ్డి అందించిన వివరాల మేరకు విజయరాముడు చెన్నూరు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల టి.ఓబాయపల్లె రూరల్ సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. గత కొద్ది రోజులుగా ఆర్థిక సమస్యలతో పాటు మృతుడు తండ్రి అయోధ్యరాముడు తనకున్న ఆస్తులను అక్క చెల్లెళ్లకు రాసిచ్చినట్లు ఎస్సై వివరించారు. తన తండ్రి ఆర్థిక ఇబ్బందులకు గురి చేశాడని పలుమార్లు తన భార్యతో చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో ఆదివారం సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మనస్తాపానికి గురైన ఆయన స్టోర్ రూంలోని ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వివరించారు. అతని భార్య భానుశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని రిమ్స్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు అరుణ్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా మృతిపై పలు రకాల అనుమానాలున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# డ్రైనేజీ కాలువ కోసం గ్రామస్తుల ధర్నా

### పట్టించుకోని పాలకులు, స్పందించని అధికారులు





ఖాజీపేట సెప్టెంబర్ 24,ప్రభాతవార్త

ఖాజీపేట మండలం రావులపల్లె పంచాయతీ పరిధిలోని పాటిమీదిపల్లె వాసులు గత సంవత్సర కాలం నుండి డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని పాటిమీదపల్లె ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ డ్రైనేజీ కాలవల గుండా మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజీ కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాలు వస్తాయోనని పాటిమీద పల్లె వాసులు వాపోతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండడంతో మలేరియా ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతామేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ నీరు ప్రవహించే కాలువ పక్కనే పాఠశాల ఉండడం అందులోని పిల్లలు మధ్యాహ్న భోజనం చేయాలన్న ఇబ్బందికరంగా ఉందని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు. వర్షాకాలం కాబట్టి విషజ్వరాల బారిన పడకుండా అధికారులు స్పందించి పాటిమీదపల్లె గ్రామ వాసుల డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు సచివా లయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లిన వారి నుంచి ఎలాంటి స్పం దన లేదని ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తి వైఫల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శనమని ఆయన అన్నారు. ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి హామీతో ధర్నా విరమించిన గ్రామస్తులు. ఈ విషయమై రావులపల్లె పంచాయతీ ఇంచార్జ్ సెక్రటరీ శ్రీనివాసులును ఫోన్లో సంప్రదించగా పంచాయతీలో నిధులు లేవని విషయాన్ని ఇఓపిఆర్డి, ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మిరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ బత్తుల నాగశివ, సిద్దయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.




## వర్షం నీళ్లతో గుంతలు

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 24ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ గ్రామం 9వ వార్డు నుండి కోట వీధికి వెళ్లే రోడ్డులో వర్షం నీళ్లతో గుంతలుగా ఏర్పడడం జరిగింది. చిన్నపాటి వర్షానికి నీళ్లు గుంతల్లో నిలబడి ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది కనుక గుంతలు పూడ్చవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.



## చంద్రబాబు విడుదల కావాలని కొవ్వొత్తుల ర్యాలీ

2లో

## రచయిత బొమ్మిశెట్టి రమేష్‌కు సన్మానం

2లో

## అనారోగ్యంతో ఉన్న చిన్నారికి ఆర్థిక సాయం

– ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి



ఓబులవారిపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలో మంగంపేట గ్రామానికి చెందిన అగ్రహానికి చెందిన కోటకొండ సాయి కుమారుడు చాణక్యకు అనీమియా రక్తహీనత కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆ చిన్నారికి ఆసుపత్రి ఖర్చులకు శనివారం తన స్వగృహంలో ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ సృష్టికర్త ఆయన తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి రూ.30వేలు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. తమకు సాయం అందించినందుకు రుణపడి ఉంటామని సాయి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆయేషా స్కూల్లో మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర..



కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

కడప నగరంలోని ఆయేషా నగర్‌లోని ఆయేషా స్కూల్లో మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర గురించి పోటీ పరీక్షలు నిర్వహించారు. సాయిపేటలోని ఆస్తాన బాగ్దాది కమిటీ వారి ఆధ్వర్యంలో ఈ పరీక్ష పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేసిన ముఖ్య అతిథులుగా తెదేపా సీనియర్ నాయకులు వి.ఎస్.అమీర్‌బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహ్మాన్, ముస్లిం సోదరులు, సోదరీమణులు, బాల బాలికలు ముస్లిం మత పెద్దలు అతి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం సమావేశం


రాజుపాళెం, సెప్టెంబర్24, ప్రభాతవార్త.



మండల కేంద్రమైన రాజు పాళెంలో ఆదివారం సర్వజ హైస్కూల్‌లో నియోజకవర్గపు ప్రవేటు పాఠశాలల యూనియన్ ప్రసి డెంట్ నంద్యాల వెంకటశివారెడ్డి అధ్యక్షతన కరస్పాండెంట్‌ల సమావేశం నిర్వహించటం అయినది. ఈసందర్భంగా వెంకటశివారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల తల్లి తండ్రులు మన పాఠశాలల పైన ఉన్న నమ్మకంతో ఇక్కడ చదివిస్తుంటారు దానిని మనం గుర్తుంచుకొని, విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని విద్యతో పాటు మంచి బుద్దులు నేర్పించి మంచి ప్రయోజకుడుగా తీర్చిదిద్ది మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. పాఠశాలల సమస్యలు, అధ్యాపకుల, విద్యార్థులకు ఎలువంటి సమస్యలు లేకుండా యాజమాన్యం పరిశీలించి పరిష్కరించాలని, పాఠశాల నెలకొల్పిన ఉద్దేశ్యం మరువరాదని ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పనిచేయరాదని విధ్యాశాఖ ఉన్నతాధికారుల సహకారంతో పనిచేసి మంచి గుర్తింపుతో మందుకు సాగాలని కోరారు. అనంతరం మండల విధ్యాశాఖ అధికారి వెంకటేశ్వర్ల బదిలీ అయిన సందర్భంగా ఆయనకు పూలమాల, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సెక్రటరీ రాజారావు, కోశాధికారి సుధర్శన్ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్యసురక్ష ఇంటింటి సర్వే

రాజుపాళెం, సెప్టెంబర్24, ప్రభాతవార్త



మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో ఆదివారం ఆరోగ్య సిబ్బంది జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఇంటింటి సర్వే నిర్వహించి కుటుంబ సభ్యుల వివరాలు వారి దీర్ఘకాలిక వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని పేర్లు, వయస్సు, జబ్బును నమోదు చేసుకొన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో బాగంగా గ్రామంలో అక్టోబర్ 11 తేదిన నిర్వహించు వైద్య శిబిరంలో ఉచిత వైద్యం నిర్వహించనున్నట్లు సిహెచ్‌ఓ భారతి, ఏయన్‌మ్ మరియమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సిహెచ్‌ఓ, ఏయన్‌మ్‌లు వాలెంటర్లీలు, ఆశాకార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ఆరోగ్య సమస్యలను తెలుసుకోవటం వారి పేర్లను నమోదు చేయటం జరిగినది

## సిద్ధవటంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ



సిద్ధవటం సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

సిద్ధవటం గ్రామం దిగువ పేట ఆకుల వీధిలో రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు అతికారి దినేష్ ఆధ్వర్యంలో 310 మందికి క్రియాశీలక కిట్లను పంపిణీ చేశారు విలేకరుల సమావేశంలో అతికారి దినేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ తరఫున క్రియాశీలక సభ్యత్వాలు తీసుకున్న 310 మందికి ఆదివారం జనసేన పార్టీ అధినాయకత్వం సూచన మేరకు కిట్లను పంపిణీ చేశామని ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే తక్షణమే 50000 రూపాయలు నగదు మృత్యువాత పడితే 5 లక్షల రూపాయలు వారి కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని చెప్పారు దేశంలో గాని రాష్ట్రంలో ఏ పార్టీ తీసుకొని నిర్ణయం జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకొని జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడుతున్నారని అతికారి దినేష్ అన్నారు రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన పొత్తుతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం తధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ మునిస్వామి, జనసేన పార్టీ నాయకులు నాగరాజా పోలిశెట్టి శ్రీనివాసులు ఆవుల నాగేంద్ర విజయ్ ఏ చిన్న వెంకటయ్య ఆవుల రాజా, పసుపులేటి కళ్యాణ్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చంద్రబాబు విడుదల కావాలని కొవ్వొత్తుల ర్యాలీ



సిద్ధవటం సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆదివారం మోదిన్ షాప్ పల్లె గ్రామంలో తెలుగుదేశంపార్టీ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజంపేట టిడిపి సీనియర్ నాయకులు విద్యాసంస్థల అధినేత చమర్తి జగన్మోహన్ రాజు బాణాసంచా పేలుస్తూ మోదిన్ షాప్ పల్లె గ్రామంలో స్థానికులు టిడిపి నేతలు మహిళలు చిన్నారులు భారీ ఎత్తున పాల్గొని కొవ్వొత్తుల పట్టుకుని ర్యాలీ నిర్వహించారు సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా చెమ్మర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ మా నాయకుడి పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని మా నాయకుడు తిరిగి ఆణిముత్యం లాగా బయటికి వస్తారని వారన్నారు నీకు రాజకీయపరంగా బుద్ధి చెప్పడానికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు మా నాయకుడు చంద్ర బాబు నాయుడు విడుదల అయ్యే వరకు ఈ పోరాటం ఆగదన్నారు నిరంకుశ పాలన పోయి ప్రజాపాలన వచ్చే రోజులు దగ్గర ఉన్నాయన్నారు రాష్ట్ర మంత్రుల టిడిపి పార్టీకి రోజు రోజు అనూహ్య స్పందన వస్తుందన్నారు రాబోయే ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడం తధ్యమన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కల్లుగీత డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ రాష్ట్ర బీసీ నాయకులు కాడే శ్రీనివాసులు నాయుడు ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ ప్రతినిధి లక్ష్మీనారాయణ నాయుడు, గాలి సుబ్బయ్య యాదవ్, రాము టిడిపి నాయకుల తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఒంటిమిట్టలో వినాయక నిమజ్జనం

ఒంటిమిట్ట సెప్టెంబర్24 ప్రభాతవార్త:



మండలంలో ఆదివారం వినాయక విగ్రహాలకు ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా మండలంలోని గ్రామాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. కోందరు మూడురోజులకు, మరి కోందరు ఐదు రోజులకు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. మరి కోంతమంది 7వ రోజు ఆయిన ఆదివారం నిమజ్జన కార్య క్రమం నిర్వహించారు. ఒంటిమిట్ట లోని కల్లావీదిలోని వినాయక విగ్రహానికి ఆదివారం నిమజ్జన కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బారీగా బాణా సంచాకాల్చుతూ గ్రామ పురవీదుల్లో ఊరేగించారు. ఆలాగే మండలంలోని పలు గ్రామాలలో నమజ్జన కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పోలీసు ఆదికారులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# కనుమరుగవుతున్న రక్త సంబంధాలు





రాయచోటి, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త:

విదేశాలలో దిక్కులేని చావులతో తల్లిదండ్రుల కడుపుకోత కలిగిస్తున్న విద్యార్థులు ఎంతమందో.....అన్ని రంగాలలో పోటీ తత్వం పెరిగిపోయింది. రోజు రోజుకి సాంకేతిక రంగాలలో పోటీ తత్వం పెరిగిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో వున్న విద్యార్థులు సైత ం విదేశాలలో చదువుకొని అన్ని రంగాలలో పోటీ తత్వంలో నిలవాలనే జిజ్ఞాస పెరిగిపోయింది. ఫలితంగా విదేశీ చదువులపై మోజు విపరీతంగా పెరిగిపోయింది. స్తోమత లేకున్నా తల్లిదండ్రులు అప్పులు చేసి తమ పిల్లలు విదేశాలలో ఉన్నతమైన చదువు చదివి పోటీ ప్రపంచంలో అగ్రగామిగా నిలవాలనే తపనతో తమ పిల్లలను విదేశీ చదువులకు పంపిస్తున్నారు. కొంత కాలం సజావుగా సాగినప్పటికీ ఫలితాలు మరోరకంగా కన్పిస్తున్నాయి. విదేశీ మోజులో పడిన యువత డబ్బు సంపాదనలో సోటీ పడుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఫలితంగా విదేశీ మోజులో రక్త సంబంధాలు కనుమరుగవుతున్నాయి. తల్లితండ్రులను పట్టించుకునే పరిస్థితి కేవలం డబ్బు చుట్టే బంధాలు, అనుబంధాలు తిరుగుతున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. అనేకమంది విదేశాలల్లో ఉంటున్న విద్యార్థులు ఆ కారణంగా చనిపోవడం ఫలితంగా తల్లిదద్రులకు కడపుకోత విధిస్తున్న సంఘటనలు అనేకం మనకు కన్పిస్తున్నాయి. తల్లిదండ్రులు అనారోగ్య సమస్యలతో చనిపోతే పేగు తెంచుకొని పుట్టిన బిడ్డల రాక కోసం వారి శవాలు ప్రిజర్ బాక్సులో ఎదురుచూస్తున్న సంఘటనలు అనేకం. రోజుల తరబడి, నెలల తరబడి ఉన్న సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. ఇటీవల అన్నమయ్య జిల్లా రాయచోటి కి చెందిన విద్యార్థి జార్జియా వెళ్లి డాక్టర్ కోర్సు పూర్తయిన తర్వాత ఇంటికి రావడానికి ఐదు రోజుల ముందే అకస్మాత్తుగా మరణించడం జరిగింది. మరణించిన కన్న బిడ్డ శవం కోసం 12 రోజులు తల్లిదండ్రులు కండ్లు కాయలు కాసే విధంగా ఎదురు చూసని సంఘటన మన కళ్లముందే కనిపించింది. హృదయ విదారక సంఘటన అనేకం భారత దేశంలో తల్లిదండ్రులు బంధువులు, చనిపోతే బిడ్డల రాకకోసం ఎదురు చూస్తున శవాలు మరెన్నో. విదేశీ మోజలో బంధాలు అనుబంధాలు కనుమరుగవుతున్నాయి. కొన్ని కొన్ని సంఘటనల్లో చనిపోయిన తల్లిదండ్రులను చూడడానికి రాని బిడ్డలు కూడా ఎందరో ఉన్నారు. ప్రస్తుతం సమాజంలో ఆర్థికపరమైన బంధాలకే బలం ఎక్కువగా ఉంది. రక్త సంబంధాలకు ఆత్మీయతకు, అనుబంధాలకు స్థానంలేని పరిస్థితి దాపురించింది. తమ బిడ్డలు విదేశాలలో ఉన్నత స్థానంలో ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ ఆ సంబంధాలు ఆర్థికపరమైన బంధాలుగా మారితే పరిస్థితి మరోరకంగా ఉంటుంది. డాలర్ మోజులో పడి కుటుంబాలను, కుటుంబ బంధాలను దూరం చేసుకుంటున్న వారు అనేకమంది సంవత్సరాల తరబడి తల్లిదండ్రులను చూడని వారందరూ తల్లిదండ్రులను వృద్ధాశ్రమల్లో వదిలి వెళుతున్న వారు కో కొల్లలు మన దేశంలో పాశ్చాత్య సంస్కృతి విజృంబిస్తున్న నేపథ్యంలో రక్త సంబంధాల గురించి తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. దుబాయ్, కువైట్, కత్తర్ వంటి దేశాల్లో పని చేస్తున్న కార్మికుల పరిస్థితి మరింత దారుణంగా, దుర్భరంగా ఉంది. కుటుంబ నేపథ్యం సంబంధించిన బంధాలు అనుబంధాల గురించి నేటి యువతకు తెలియజేయవలసిన అవసరం ఉంది.

## రూ. 80వేలు పలికిన వినాయకుడి లడ్డూ



చాపాడు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని చియ్యపాడు గ్రామంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయకుడి లడ్డు వేలం నిర్వహించారు. లడ్డు వేలం పాట యందు చిన్ననారి గాళ్ల శివయ్య కుమారులు, వెంకటసుబ్బయ్య, చిన్న వెంకట సుబ్బయ్య, వెంకటసుబ్బయ్య( బుడ్డ బి), సురేష్ అత్యధికంగా 89,000 లడ్డు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## 500మందికి ఉచిత వైద్యం



ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక గాంధట్టి చెంచయయ్య కళ్యాణ మండపంలో ఆదివారం ఆర్యవైశ్య యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. హైదరాబాదు హైటెక్సిటీ యశోదా ఆస్పత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. గుండె వైద్యనిపుణుడు డాక్టర్ సత్యప్రసాద్, జీర్ణకోశావ్యాధుల నిపుణుడు డాక్టర్ జగన్మోహన్రెడ్డి, ఆర్థోపెడిక్ డాక్టర్ సోమేష్ మంజునాథ్, డాక్టర్ సుధేష్ణ తదితరులు 10 మంది వైద్యులు దాదాపు 500 మంది రోగులకు వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఈసీజీ, 22డీఎకో, టీఎఫ్టీ, బాఎమ్, బీపీ, షుగరబ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య బృందం మాట్లాడుతూ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ నందు గుండె, ఊపిరితిత్తులు, బేరియాట్రిక్ సర్జరీ, రోబోటిక్ సర్జరీ, కిహోల్ సర్జరీలు, టీకేఆర్, బ్రాంకైల్ థెరపీ ప్లాస్టి, ఇంటర్వెన్షన్ పల్మనాలజీ, న్యూరో సర్జరీ అడ్వాన్స్డ్ వ్యాక్యులర్ సర్జరీ, ఇంటర్నేషనల్ స్థాయి వైద్యం హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ నందు అందుబాటులో ఉన్నాయని ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గాజులపల్లె అభినయ్ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో పలు సామాజికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్య, వైద్యానికి ప్రాముఖ్యత ఇస్తామని పేర్కొన్నారు. సంఘం కార్యదర్శి తల్లం సందీప్, కోశాధికారి మనోజకుమార్, సందీప్, వంశీకృష్ణ, కో ఆర్డినేటర్ అభిలాష్ పాల్గొన్నారు.

## జగన్ అవినీతి చరిత్రను గుర్తు చేసిన సీఎం సురేష్‌నాయుడు



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అక్రమార్జన విషయంలో 16 నెలలు జైల్లో ఉన్న జగన్ గత చరిత్రను గుర్తు చేస్తూ సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో భారీ కేక్ ను కట్ చేసి జగన్ చేసిన అవినీతిని ప్రజలకు మరోసారి గుర్తు చేశారు. ఆదివారం నిరసన దీక్షా శిబిరంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ తన తండ్రి ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకుని వేల కోట్లు అవినీతి సంపాదన కేసులలో 10 సంవత్సరాల గా బెయిల్ పై ఉంటున్న జగన్ అది మర్చిపోయి నిజాయితీ పరులైన చంద్రబాబు పై అవినీతి ముద్ర వేసే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు ధోరణిలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్ని అక్రమ కేసులు బరాయించిన అక్రమ అరెస్టులు చేసిన భయపడే ప్రసక్తి లేదని జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వచ్చేది టిడిపి ప్రభుత్వం అని దూషించి చెప్పారు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ అవినీతిపరులు అందలం ఎక్కితే నిజాయితీపరులు జైలు పాలు అవుతారన్న నన్నాలుడిని జగన్ నిజం చేశారని తెలిపారు 10 సంవత్సరాల క్రితం సైకో సీఎం జగన్ చేసిన అవినీతి విషయంలో 16 నెలల జీవితం అనుభవించిన నువ్వా మా నాయకుడికి అవినీతి ముద్ర వేసి జైల్లో పెట్టిస్తావా అని ప్రశ్నించారు చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేయించడం చూస్తుంటే సైకో చేతిలో రాష్ట్రాన్ని పెడితే ఏమవుతుందో జగన్ నిరూపించాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి ముక్తియార్ రాజుపాలెం మండల మాజీ అధ్యక్షుడు మెట్టుపల్లి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై గారూ.. చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపండి




ఓబులవారిపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలో ఉన్న కొన్ని పంచాయతీల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జోరందుకుంటున్నాయి. కోడిపందేలు, పేకాటలు, మద్యం అమ్మకాలు చాప కింద నీరులా ప్రభుత్వ దుకాణానికి ప్రైవేటు దుకాణాల్లోకి గుట్టు చప్పుడు కాకుండా మద్యం వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నారు. 11 గంటలకు తెరవాల్సిన మద్యం దుకాణాలు ఉదయం 6 గంటలకే తెరుస్తున్నారన్న ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ఇష్టారాజ్యంగా అధిక ధరలకు మద్యం బాటిళ్లను విక్రయించడం, బ్లాక్ మూర్కెట్‌లో బాటిళ్లను విక్రయిస్తున్నా పోలీసు వ్యవస్థ నిద్రావస్థలో ఉందని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాల్లో కోడి పందేలా, పేకాట, బొమ్మ, బొరుసు లాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికైనా పోలీసు అధికారులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

## రచయిత బొమ్మిశెట్టి రమేష్‌కు సన్మానం



మైదుకూరు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

వన్నూరమ్మ.. ఎదురులేని పాలెగత్తె.. పుస్తక రచయిత బొమ్మిశెట్టి రమేష్ కు అనంతపురం పట్రా సంఘం ఆదివారం అనంతపురం పట్టణంలోని రుద్రంపేట యాదవ కళ్యాణమండపంలో ఘనంగా సన్మానించారు. రమేష్ మైదుకూరు టౌన్ కడప రోడ్డులో నివాసం ఉంటున్నారు, యాదవ కళ్యాణ మండపంలో అనంతపురం పట్రా కులస్తుల సమ్మేళనం- భవిష్యత్తు కార్యాచరణ జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ఎదురులేని పాలెగత్తె పుస్తకం అత్యంత ప్రజాదరణ పొందిందని దేశవ్యాప్తంగా కూడా వన్నూరమ్మ ఎవరు అని ఇంటర్నెట్లో వెతకడం ఎక్కువైందని రచయిత తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పట్రా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపోతూ హనుమంత నాయుడు, పట్రా సంఘ%శీ% సలహాదారుడు పెద్దపోతు ఆంజనేయులు, బ్రహ్మంగారిమఠం వైస్ ఎంపీపీ రాజశేఖర్ నాయుడు, ఎంబిసీ డైరెక్టర్ నాయిని రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు పట్రా లక్ష్మీనారాయణ, పట్రా సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ తలుపుల శ్రీనివాస నాయుడు, హైదరాబాద్ మంచాల వెంకటేష్, పట్రా నాగార్జున పాల్గొన్నారు..

## వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 23, 24 తేదీల్లో మహాసభలు



వైవీయూ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

వై.యస్.ఆర్.జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 23, 24 తేదీలలో మహాసభలు నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. వై.యస్.ఆర్.జిల్లా రచయితల సంఘం సమావేశాన్ని ఆదివారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాసభల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. మొదటిరోజు కార్యక్రమంలో ప్రాచీన సాహిత్యం, కవిత, కథానిక, నవల, నాటకం ప్రక్రియలపై సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో భువన విజయం నాటక ప్రదర్శన, రెండవరోజు కార్యక్రమంలో అవధానం, హాస్యావధానం, కవిసమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో సంఘంలోని సీనియర్ సాహితీవేత్తలైన డా? గానుగపెంట హనుమంతరావు (ఉపాధ్యక్షులు), జింకా సుబ్రహ్మణ్యం (కార్యదర్శి)లను సభ్యులందరూ కలసి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డా.చింతకుంట శివారెడ్డి, కార్యదర్శి డా. భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, సంయుక్త కార్యదర్శి భూమిరెడ్డి స్వరూప రాణి, కోశాధికారి డా. కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు డా. జి.వి.సాయిప్రసాద్, డా. అనుగూరు చంద్రశేఖర రెడ్డి, డా. పెద్దిరెడ్డి నీలవేణి, డా. పాలెం వేణుగోపాల్, డా. వెల్లాల వేంకటేశ్వరాచారి, డా.ఎస్.రాజగోపాల రెడ్డి పాల్గొన్నారు.

## ఐవైఎం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ప్రవక్త ముహమ్మద్ యువతరానికి స్ఫూర్తి అనే నినాదంతో ఐవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పది రోజులపాటు చేపడుతున్నటువంటి ఉద్యమంలో భాగంగా ఆదివారం స్థానిక ఉప్పాగు కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం అల్హాందులిల్లాహ్ అల్లాహ్ దయవలన విజయవంతం అయిందన్నారు. ఉచిత వైద్య శిబిరంలో ఉప్పాగు గ్రామ ప్రజలు 50 మంది దాకా పాల్గొన్నారు అందరికీ ఉచితంగా బీపి షుగర్ టెస్టులు చూసి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ అల్లాహ్ మా ఈ కార్యక్రమాన్ని స్వీకరించాలని దువా చేసినట్లు తెలిపారు

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..




ఓబులవారిపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:

ఊరంతా చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎండీఓ విజయారావు సూచించారు. ఓబులవారిపల్లె మండలం పెద్దవరం పాడు గ్రామంలో సేవ్ నేచర్, సేవ్ ఫ్యూచర్ అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పెద్దఓరంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి స్కూలు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణంలో మార్పు రావడంతో మానవాళికి శాపంగా మారుతోందని అందువల్ల ప్రతి వ్యక్తి ప్రతి ఇంటిలో చెట్లు నాటడం వల్ల పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా పరిరక్షించవచ్చని ఆయన తెలిపారు. స్కూలు విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శివకుమార్, జార్జి, హెడ్మాస్టర్ వాసవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహ్లాదరెడ్డిని సస్పెండ్ చేసిన జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు

బద్వేల్ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

కలసపాడు మండలం తంబళ్లపల్లి గ్రామానికి చెందిన చంద్రగిరి ప్రహ్లాద రెడ్డిని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి సస్పెండ్ చేశారు. కలసపాడు మండలం పార్టీ సిఫారసు మేరకు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడంతో పార్టీ కార్యకర్త అయినా ప్రహ్లాద రెడ్డిని లింగారెడ్డి సస్పెండ చేశారు.

## నాటి విద్యార్థుల ప్రేమానురాగాలు తనివితీరనివి

– రిటైర్డ్ హెడ్మాస్టర్ సిద్ధారెడ్డి



తంబళ్లపల్లె, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

దశాబ్దాల క్రితం మా వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు నేడు మాపై కురిపిస్తున్న ప్రేమానురాగాలు తనివి తీరని రిటైర్డ్ హెడ్మాస్టర్ సిద్ధారెడ్డి కొనియాడారు. ఆదివారం జడ్పీ హైస్కూలు ఆవరణలో 92-93 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అలనాటి పూర్వపు హెడ్మాస్టర్ సిద్ధారెడ్డి, ఉపాధ్యాయులు నారాయణ (గణితం), హీరోజీ రావు (గణితం), వెంకటరమణ (డ్రాయింగ్), అమీర్ హుసేన్ (హిందీ) దివంగత ఉపాధ్యాయుడు నారాయణ భార్య కమలమ్మలను విద్యార్థులు సాదర స్వాగతం పలికి పాదాభివందనం చేసి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమకు కన్నబిడ్డలతో సమానమని ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయికి చేరితే మొదట సంతోషించేది మేమేనన్నారు. దశాబ్దాలు గడిచిన మేము చేసిన సేవలను గుర్తించుకొని సన్మానించడం మాకు పూర్వజన్మ సుకృతంగా మననం చేసుకున్నారు. విద్యార్థులు మాట్లాడుతూ నాడు ఉపాధ్యాయులు మమ్మలను దండించి విద్య నేర్పి మేము ఈ స్థాయికి చేరడానికి వారు చేసిన సేవకు జన్మ జన్మలకు రుణ పడి ఉంటామని భావోద్వేగంతో తెలిపారు. కరోనాలో తమ సహచర విద్యార్థి ఆటో డ్రైవర్ ఖాదర్ వల్లీ మృతి చెందగా ఆయన కుమార్తెకు విద్యార్థులు రూ.50వేలు హెడ్ మాస్టర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు నాగమునెప్ప(కున్ని) సురేంద్ర, ఉదయ్‌కుమార్, విజయ్ కుమార్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, వెంకటరమణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

మానవహారం చేపట్టిన మున్సిపల్‌కార్మికులు



మదనపల్లె, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

మున్సిపల్ పారిశుద్ధ్య అవుట్‌సోర్సింగ్ కార్మికులకు రెగ్యులర్‌చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రసమితి పిలుపు మేరకు ఆదివారం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు మావనహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేస్తామని చెప్పిన ముఖ్యమంరతి ఏళ్ళుగడుసున్నా ఇచ్చిన మాట తప్పారన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వంకు పలుసార్లు విన్నవించినా స్పందించలేదన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్లు, ఇంజనీర్లు, పార్కు కూలీలకు, స్కూల్ స్వీపర్లకు కనీస వేతనాలు పెంచి, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, వరప్రసాద్, ఇంద్రాణి, గోపాల్, పట్టణ అధ్యక్షులు తిరుమలప్ప, బాగ్యలక్ష్మి, ఉమారాణి, శ్రీరాములు, లోకేష్, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## బాబుతో మేము సైతం...

11వరోజు కొనసాగిన దీక్షలు



మదనపల్లె, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

బాబుతో మేముసైతం అంటూ పట్టణ టిడిపి నాయకులు 11వరోజు ఆదివారం రిలేనిరాహరదీక్ష కార్యక్రమాన్ని కొనసాగించారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, ఆయన తనయులు నియోజకవర్గ యువనాయకులు దొమ్మలపాటి యశ్విరాజ్, దొమ్మలపాటి చాణిక్యరాజ్‌ల అన్నమయ్యసర్కిల్‌లో రిలేనిరాహర దీక్షలు చేపట్టారు. వీరికి మద్దతుగా నియోజకవర్గ నలమూలల నుంచి టిడిపి కార్యకర్తలు, నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఇబ్బందులకు గురిచేస్తూ జగన్ పైచాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో వైకాపా నాయకులు పెద్దపరిణామాలే ఎదుర్కొంటారన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ భవానిప్రసాద్, ఎస్‌ఎం.రఫి, లతీఫ్, దాదు, మేకల రెడ్డిశేఖర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, జయమ్మ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు వార్షిక మహాజనసభ

బ్యాంకుపర్సన్ ఇన్‌చార్జ్ శ్యామ్‌ప్రకాష్ రెడ్డి



మదనపల్లె, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

మదనపల్లె కోఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు 99వ వార్షిక మహాజనసభ సమావేశం ఆదివారం ప్రధాన కార్యలయంలో జరిగింది. ఈ సమావేశం బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జ్ శ్యామ్‌ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. బ్యాంకు సిఈఓ పివి.ప్రసాద్ వార్షిక నివేధిక సమర్పించి మాట్లాడుతూ 2022-23న ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు డిపాజిట్లు రనూ.66.75కోట్లు, అప్పులు రూ.56.70కోట్లుగా తెలిపారు. షేర్లుధనం రూ.2.47కోట్లు, వ్యాపారధనం రూ.104.89కోట్లు కలదని తెలిపారు. బ్యాంకు 99సంవత్సరాలు పూర్తయి శతాబ్దిలోకి అడుగుపెట్టిందని తెలిపారు. ప్రతి ఏడాది రుణవసూలు విషయంలో బ్యాంకు కఠినంగా వ్యవహరించాల్సి వస్తోందని తెలిపారు. కావున ఖాతాదారులు తమ కంతులను క్రమం తప్పకుండా చెల్లించి సహకరించాల్సిందిగా తెలిపారు. ఇంకా బంగారంపై జారీచేసే రుణాలను రెండులక్షలకు మించి ఉన్న వాటిని నెలసరి వాయిదాలుగా చెల్లించాలని సూచించారు. బ్యాంకులో రుణాలు తీసుకొన్న ఖాతాదారులు క్రమం తప్పకుండా తమ నెలసరి కంతులను చెల్లించాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. రుణాలు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో మేనేజర్లు సుధారాణి, జయచంద్రనాయుడు, రవిచంద్రారెడ్డి, రాధిక, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రామసముద్రంలో వినాయక నిమజ్జనం



రామసముద్రం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలో ఆదివారం కోలాహాలంగా వినాయక స్వామి విగ్రహ ఊరేగింపు నిమజ్జనం జరిగింది. స్థానిక వాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో బోజ్జగణపయ్య విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ట్రాక్టర్‌పై వీధుల్లో ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్ళారు. బొజ్జగణపయ్య ముందు గాజులనగర, అంబేద్కర్‌నగర్ వాసులు బాణసంచాపేల్చుతూ, బళ్ళారిడ్రమ్స్, కొలాటాలు, డాన్సులతో రంగులు చల్లుకొంటూ ఊరేగింపుగా వెళ్ళారు. చిన్నపిల్లలు, మహిళలు రంగులు చల్లుకోవడం జరిగింది. నిమజ్జనం కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ చంద్రశేఖర్ బందోబస్తు నిర్వహించారు.

## బిజెపి పార్లమెంటు జిల్లాస్థాయి సమావేశం




మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీక్రిష్ణా రెసిడెన్సి సమావేశపు హాలులో ఆదివారం రాజంపేట జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు సాయిలోకేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ శివన్నారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిలోకేష్, ఇతర బిజెపి శ్రేణులను సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బిజెపికి జిల్లాలో మంచి పేరు, భవిష్యత్తు ఉందని రాబోయే ఎన్నికల్లో పార్టీని అన్ని విధాల సంసిద్ధం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, సామాన్యుడి నుంచి సంపన్నుల వరకు నరేంద్రమోడీ తీసుకువచ్చారని తెలిపారు. ఈనెల 28, 29, 30తేదీల్లో జరిగే బూత్ స్వశక్తికరస్ అభియాన్ కార్యక్రమంలో అన్ని బూతు కమిటీలు ఏర్పాటు చేయడమే కాకుండా మండలాల్లో కమిటీలు వేయాలన్నారు. కార్యక్రమంలో చంద్రమౌళి, రమేష్‌నాయుడు, రమేష్‌నాయుడు, షబ్బీర్‌అహ్మద్, పులినరేంద్రకుమార్‌రెడ్డి, సురేష్‌రాజు, శ్రీనివాసయాదవ్, బండి ఆనంద్, భగవాన్‌స్వామి, శివ, గంగిరెడ్డి, సునీతనారాయణ, తుమ్మలూరు హరిప్రసాద్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్‌కాలనీని ప్రారంభించిన సర్పంచ్ చలపతి

మదనపల్లె, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

నూతన విద్యానగర్ కాలనీని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రారంభించారు. కురవంకలో ఉద్యోగస్తులు నూతన కాలనీ నిర్మించుకొన్నారు. వారి ఆహ్వానం మేరకు సర్పంచ్ పసుపులేటి చలపతి ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యానగర్ కాలనీని ఆదివారం ప్రారంభించారు. ముందుగా చలపతికి కాలనీ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఉద్యోగస్తులు మాట్లాడుతూ సర్పంచ్‌ను అడిగిన వెంటనే మురికికాలువ నిర్మాణం, సిసిరోడ్లు వేసి కాలనీ అభివృద్ధికి సహకారం అందించారని కొనియాడారు. వినాయక విగ్రహంకు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, బోయపాటి మురళినాయుడు, ఉద్యోగస్తులు, నూతన కాలనీ వాసులు, పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం



పీలేరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్తః

స్తానిక ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్‌ఆద్వర్యంలో ఆదివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర జనరల్ సెక్రటరీ నరసయ్య, జోనల్ కార్యదర్శి శేఖర్, రీజినల్ అధ్యక్షులు బాబు, రీజినల్ కార్యదర్శి శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేవి.రమణ హాజరైనారు. ఈసమావేశంలో పీలేరు డిపో నందు నూతన కమిటీలో కొత్తగా 5 మందిని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఎస్.ఎం. వల్లి, చీఫ్ అడ్వయిజర్‌గా వీఎస్.సాహెబ్, డిపో ప్రెసిడెంట్ చంద్ర, వైస్ ప్రెసిడెంట్‌గా రాధ, జాయింట్ సెక్రటరీగా సరస్వతిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



పీలేరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్తః

పీలేరు పట్టణంలో నాయిబ్రాహ్మణ కాలనీతదితర ప్రాంతాల్లో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేస్తున్నట్లు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలోని నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన పలు వినతులను పరిష్కారం కోసం ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో పట్టణంలో ఇనుప స్తంభాలు, తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి ట్రాఫిక్‌కు, విద్యుత్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా పనులు చేపట్టారు. దీంతో ప్రజలను నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, మల్లికార్జునరెడ్డి, అబీద్, ప్రదీప్‌కుమార్, నూర్‌అహ్మద్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్కూల్‌గేమ్స్ ఎంపిక పోటీలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

అండర్-14 బాస్కెల్‌బాల్ బాలుర, బాలికలకు ఈనెల 26న మంగళవారం సిటిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బిటి కళాశాలలో ఉదయం 9గంటలకు నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 29న అండర్-17 నెట్‌బాల్ బాలుర, బాలికలకు శుక్రవారం జిల్లా స్కూల్‌గేమ్స్ ఆధ్వర్యంలో సిటిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9గంటలకు ఎంపిక కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వసంత, విజయకుమారి, సురేష్, హెడ్‌మాస్టర్ హృశికేశ్, పిడిలు నాగరాజు, సురేష్‌బాబులు కలరు.

## శ్రీవారికి వైభవోపేతంగా చతుష్టానార్చన



తంబళ్లపల్లె, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలోని ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం టీటీడీకి చెందిన వేద పండితులు శ్రీవారికి చితుష్టానార్చన కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. టీటీడీ డిప్యూటీ ఈవో వరలక్ష్మి ఆధ్వర్యంలో టీటీడీ ప్రధాన అర్చకులు రమేష్, కృష్ణప్రసాద్ భట్టార్, ఆగమ అడ్వైజర్ మణికంఠ భట్టార్ నేతృత్వంలోస్వామి వారికి పుష్పాభిషేకం, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, సహస్త్రనామార్చన అనంతరం పవిత్ర ప్రతిష్ట, పూర్ణాహుతి, స్నపన తిరుమంజనం, చతుష్టాన హోమం, పాంచరాత్ర ఆగమ శాస్త్ర కార్యక్రమాలు అశేష భక్తుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా పై కార్యక్రమాల వీక్షించడానికి మండలంలోని పలు ప్రాంతాల నుంచి వందలాదిగా భక్తులు హాజరై స్వామి వారి సేవలను తిలకించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మునిచంగల్ రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దుష్యంత్‌కుమార్, వందలాదిగా భక్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సీఎం కావడం తధ్యం

11వ రోజు రిలేనిరాహారదీక్షలో నేతల ధీమా

రాయచోటి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించి ముఖ్యమంత్రి కావడం తధ్యమని టిడిపి బీసీ సాధికారత సమితి ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం సుబ్బయ్య నాయుడు పార్లమెంట్ అధికార ప్రతినిధి వతన్ నిసార్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అతావుల్ల మాధవరం క్లస్టర్ ఇంచార్జ్ రమణారెడ్డి తెలుగు ఉప కార్యదర్శి మాజీ సర్పంచ్ రవీంద్ర నాయుడు వీరభద్ర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల లక్ష్మి ప్రసాద్ నాగ బసిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ చంద్రబాబును అరెస్ట్ చేస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు భయపడతారని భావించాలని అయితే తెలుగుదేశం పార్టీ ఇలాంటివి ఎన్నో చూసిందన్నారు నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడు అవినీతి అక్రమాలకు పాల్పడే అలవాటు లేదన్నారు తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో అపూర్వమైన ఆదరణ లభిస్తుందని వారు పేర్కొన్నారు వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో శాశ్వత అభివృద్ధిని గాలికొదిలి జనాకర్షణ పథకాలతో ప్రజలను మభ్య పెట్టడం తప్ప చేసింది శూన్యం అని ఆరోపించారు ప్రస్తుతం వైసీపీ నాయకులు ప్రచారం వెళ్లే స్థాయి కూడా లేకుండా పోయిందన్నారు ఎక్కడ చూసినా భూ అక్రమాలు ఇసుక మట్టి మైనింగ్ దందాలు చేశారన్నారు సామాన్య ప్రజలకు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశంలో ఉన్నాయని బస్ చార్జీలు విద్యుత్ చార్జీలు భూముల రిజిస్ట్రేషన్ ఇలా అనేక రకాల ధరలను పెంచి ప్రజల నడ్డి విరిచారని ఆరోపించారు.

## పునాది లేకుండా 1000 ఏళ్లుగా నిలిచిన శివాలయం



స్థానిక భాషలో 'పెరువుటైయార్ కోవిల్' అని కూడా పిలుస్తారు. బృహదీశ్వర/వృహదీశ్వర దేవాలయం తమిళనాడులోని తంజావూరు నగరంలో ఉంది. చోళ రాజవంశానికి చెందిన గొప్ప పాలకుడైన రాజరాజ %×% ఈ శివాలయాన్ని 1003 నుండి 1010 వరకు నిర్మించినట్లు చెబుతారు. అయితే ఈ ఆలయానికి ఎలాంటి పునాది లేదని చెబుతారు. అవును, దాదావు వెయ్యి సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ శివాలయానికి అసలు పునాది లేదని చెబుతారు. అయితే ఇప్పటి వరకు ఈ ఆలయం ఒక్క అంగుళం కూడా కదలలేదు. పిరమిడ్ లాగా కనిపించే ఈ దేవాలయం ఎత్తు దాదాపు 66 మీటర్లు, ఇది 15 అంతస్తుల భవనంతో సమానం. దాని ప్రతి అంతస్తు కూడా దీర్ఘచతురస్రాకారంలో మధ్యలో బోలుగా ఉంటుంది. ఆలయ నిర్మాణానికి గ్రానైట్ రాళ్లను ఉపయోగించారు. దాని మొత్తం బరువు సుమారు 1.3 లక్షల టన్నులు. బృహదీశ్వర దేవాలయం/పెరువుటైయార్ కోవిల్ ఆలయ నిర్మాణానికి ఉపయోగించిన గ్రానైట్ రాళ్ల మొత్తం బరువు 1.3 లక్షల టన్నులు. ఆలయానికి 100 కిలోమీటర్ల పరిధిలో గ్రానైట్ క్వారీ లేదని చెప్పారు. అయితే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లేని ఆ రోజుల్లో ఇంత బరువైన రాళ్లను ఎలా రవాణా చేస్తారన్న ప్రశ్న కూడా ఆసక్తికరంగా మారింది. మరో విశేషమేమిటంటే ఈ ఆలయ నిర్మాణానికి కంకర, సిమెంటు ఉపయోగించలేదు. బదులుగా, పొడవైన రాళ్ల కమ్మీలు కట్ చేసి నిర్మించారు. బృహదీశ్వర ఆలయ గోపురం బరువు దాదాపు 88 టన్నులు, ఇది కేవలం ఒకే రాతితో నిర్మించబడింది. గోపురం పైన 12 అడుగుల బంగారు కలశం ఉంచుతారు. మొత్తంమీద ఈ బృహదీశ్వర దేవాలయం/పెరువుటైయార్ కోవిల్ వేల సంవత్సరాలుగా ఆలయ పునాది లేకుండా ఎలా నిలిచిపోయింది.? ఆ సమయంలో ఆలయ నిర్మాణంలో ఉపయోగించిన గ్రానైట్‌లు ఎలా రవాణా చేయబడ్డాయి. సుమారు 88 టన్నుల బరువున్న గోపురం రాయిని ఆలయం పైకి ఎలా రవాణా చేశారన్న రహస్యాలపై సమాచారం అందుబాటులో లేదు. ఈ సమాచారాన్ని కనుగొనడం శాస్త్రవేత్తలకు కూడా పెద్ద సవాలేనని అంటున్నారు.

## ఈ ఉప్పుతో బీపీ... షుగర్ కంట్రోల్‌లో..!



మూడింటిలో పింక్ సాల్ట్ ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. పింక్ సాల్ట్ కి నార్మల్ సాల్ట్ కి తేడా ఏంటో.. లాభాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

పింక్ సాల్ట్, రాక్ సాల్ట్ లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. పొటాషియం తగినంతగా తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. హృదయ సంబంధ వ్యాధులు తగ్గుతాయి. పింక్ కలర్ ఉప్పులో కాల్షియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర బరువును తగ్గించడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే పోషకాలు ఊబకాయం సమస్యను అధిగమించడంలో సహాయపడతాయి. అంతేకాదు మధుమేహాన్ని అదుపులో ఉంచడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ఉప్పులో నైట్రిక్ ఆక్సైడ్ చాలా ఎక్కువ. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. డయాబెటిక్ రోగులకు గులాబీ ఉప్పు చాలా మంచిది, సురక్షితం కూడా. పింక్ సాల్ట్‌లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది, ఇది రోజంతా పనిచేయడానికి అవసరమైన శక్తిని ఇస్తుంది. అదే సమయంలో ఇందులోని జింక్ శరీర పెరుగుదలకు సహకరిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్ ఎముకలకు బలాన్ని అందిస్తాయి.

మసాలా, ఉప్పు, మిరియాలు, గరం మసాలా ప్రతి భారతీయ వంటగదిలో ఉపయోగించే ముఖ్యమైన పదార్థాలు. అన్నింటికంటే, ఉప్పు శరీరానికి చాలా ముఖ్యమైనది. ఎలాంటి ఉప్పు మంచిదో, ఎంత మేలు చేస్తుందో తెలుసుకున్నప్పుడే ఆరోగ్యం బాగుంటుంది. అలాగే, సుగంధ ద్రవ్యాలు లేకుండా భారతీయ భోజనం దాదాపు అసంపూర్ణంగానే ఉంటుంది. వీటితో పాటు ఉప్పు చాలా ముఖ్యం. సాధారణంగా రెండు మూడు రకాల ఉప్పులను వంటలో ఉపయోగిస్తారు. ఉప్పులో బ్లాక్ సాల్ట్, రాక్ సాల్ట్, పింక్ సాల్ట్ అనే మూడు రకాలున్నాయి. వీటిలో, రాతి ఉప్పు లేదా సాధారణ ఉప్పును ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే ఈ

## పాలను ఫ్రిడ్జిలో పెడుతున్నారా...
## అయితే ఈ విషయాలు మీకు తెలుసా?




ఇప్పుడు అందరి ఇళ్ళల్లో ఫ్రిడ్జి చాలా కామన్ అయిపోయింది. వస్తువులు పాడవకుండా ఉండడానికి ఫ్రిడ్జ్ కంపల్సరీ అయిపోయింది. అన్నింటికంటే ముఖ్యంగా పాలను తప్పకుండా అందరూ ఫ్రిడ్జిలోనే ఉంచుతారు. అయితే ఇలా చేసే వాళ్ళు కొన్ని విషయాలు కచ్చితంగా తెలుసుకోవాలి. వేడిగా ఉంటే పాలు ఇట్టే పాడయిపోతాయి. ఇప్పుడు అందరూ పాలపేకెట్సే వాడుతున్నారు. అస్తమానం వెళ్ళి తెచ్చుకోవడం అవ్వదు కాబట్టి ఉదయాన్నే తెచ్చుకుని ఫ్రిడ్జిలో పెట్టుకుని రోజంతా వాడుకుంటుంటారు. ఒకొక్కప్పుడు రెండు, మూడు రోజుల తర్వాత కూడా వాడుకుంటాం. అలాంటప్పుడు ఏం చేయాలంటే...పాలను ఫ్రిడ్జ్ డోర్ లో పెట్టకూడదు. డోర్ అస్తమానం తీసి వేస్తుంటాం. అప్పుడు లోపల ఉన్న చల్లగాలి బయటకు వచ్చేస్తుంది. వేడిగాలి లోపలికి వెళ్ళిపోతుంది. దీనివల్ల బ్యాక్టీరియా తొందరగా పెరుగుతుంది. ఈ కారణంగా పాలు తొందరగా పాడయిపోతాయి. ఇది మామూలుగా ఎవరో చెప్పిన విషయం కాదు డెయిరీ ఆఫ్ కాలిఫోర్నియానే స్పందించి తేల్చిన విషయం. పాలను ఎప్పుడు ఫ్రిడ్జ్ లో వెనుక భాగంలో ఉంచాలి. ఎప్పుడూ చల్లగానే ఉండే ప్రదేశంలో ఉండేటట్టు జాగ్రత్తలు తీసుకోవాలి. డోర్లు తెరిచినా ఎక్కువ ప్రభావం పడదు అని ఏ ప్లేస్ అయితే ఉంటుందో అక్కడే పాల ప్యాకెట్లను కానీ, సీసాలను కానీ దాచుకోవాలి. అలాగే ఫ్రీజర్ లో కూడా పాలను పెట్టుకోవచ్చును. ఏ సీజన్ అయినా ఇదే పద్ధతిని పాటించాలని చెబుతున్నారు నిపుణులు. పాలు ఎక్కువ రోజులు నిలువ ఉండాలంటే ఫ్రీజర్ అయితే బెస్ట్ అంటున్నారు. కానీ ఒకరోజు కన్నా ఎక్కువ పాలను నిల్వ ఉంచడం మంచిది కాదని చెబుతున్నారు.

## రూ.1.05లక్షలకు స్వామి లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో దక్కించుకున్న చంద్రశేఖర్ యాదవ్



పెండ్లిమర్రి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

మండలంలోని నందిమండలం గ్రామంలో ఆదివారం వినాయక విగ్రహ నిమజ్జన సందర్భంగా అభిషేక్ యాదవ్ ఆధ్వర్యంలో వినాయక లడ్డూ ప్రమాదం వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన పంగా చంద్రశేఖర్ యాదవ్ రూ.1.05లక్షలకు 15కేజీల లడ్డూ ప్రసాదాన్ని వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ కుటుంబాన్ని విగ్రహ కమిటీ సభ్యులు సత్కరించారు. చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం గణేష్ విగ్రహాన్ని బాణాసంచా, డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు, యువత, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడం తగదు

– నిరాహారదీక్షలు చేసిన టీడీపీ నాయకులు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించడం తగదని టీడీపీ నాయకులు అన్నారు. స్థానిక గాజులవీధి శాదా నిలయం వద్ద నగర టీడీపీ సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షుడు సానపు రెడ్డి శివకొండారెడ్డి, సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. దీక్షలలో టీడీపీ నాయకులు రెడ్డయ్య యాదవ్, సుబ్బరాయుడు, కిరణ్, సుధాకర్, పార్వతి, రామాంజనేయ యాదవ్, శివ యాదవ్‌లకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, ఆయన సతీమణి మాధవిరెడ్డిలు జ్యూస్ ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో అల్లా బకాష్, జలతోటి జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరులో ఓ మోస్తారు వర్షం..



దువ్వూరు, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరు, చుట్టుపక్కల ప్రాంతాల్లో శని, ఆదివారాలు ఓ మోస్తారు వర్షం కురిసింది. శనివారం 12 మి.మీ వర్షపాతం నమోదు కాగా ఆదివారం 29.8 మి.మీ వర్షపాతం నమోదైంది. 2 రోజుల పాటు కురిసిన 41 మి.మీ వర్షంతో వ్యవసాయ పొలాలు పదునఉ అయినట్లు రైతులు భావిస్తున్నారు. దీంతో కేసీ కెనాల్, వివిధ రకాల పంటల సాగుకు సమయాత్తం అవుతున్నారు. కుందూ నదిలో రాజోలి వద్ద శనివారం సాయంత్రం 8వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండగా ఆదివారం సాయంత్రానికి 5500 క్యూసెక్కులు ప్రవహిస్తున్నట్లు కేసీ కెనాల్ అధికారి తెలిపారు. 2 రోజుల పాటు కురిసిన వర్షాలతో రైతులు రబీ సీజన్‌కు సిద్ధమవుతున్నారు. ఎక్కువగా మినుము, జొన్న, మొక్కజొన్న సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. కేసీ కెనాల్‌కు ఏడాది నీరు రాకపోవడంతో రైతులు ఆరు తడి పంటలు సాగు చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే వ్యవసాయ శాఖ ఇంత వరకు కేసీ కాలువ రైతులకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు, విత్తనాలు సరఫరా చేసేందుకు సరైన ప్రణాళిక తయారు చేయలేదు. ఇప్పటికైనా కేసీ రైతులకు ఆరుతడి పంటలు సాగు చేసేందుకు అవసరమైన విత్తనాలు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు. ఆ తరువాత పంపిణీ చేసిన ప్రయోజనం ఉండదని రైతులు వాపోతున్నారు.

## వైభవంగా శ్రీవారినగర్‌లో వినాయక నిమజ్జనం

వేలంలో రూ.21వేలు పలికిన లడ్డూధర



మదనపల్లె, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్‌లో ఆదివారం కోలాహలంగా వినాయక స్వామి విగ్రహ ఊరేగింపు నిమజ్జనం జరిగింది. స్థానిక కాలనీ వాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో బొజ్జగణపయ్య విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ట్రాక్టర్‌పై వీధుల్లో ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్ళారు. బొజ్జగణపయ్య ముందు శ్రీవారినగర్ వాసులు బళ్ళారిడ్రమ్స్, కొలాటాలు, డాన్సులతో రంగులు చల్లుకొంటూ ఊరేగింపుగా వెళ్ళారు. అనంతరం స్వామివారి లడ్డూ వేలం పాటలను నిర్వహించారు. ఈ వేలంపాటల్లో లడ్డూను శ్రీవారినగర్‌కు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి రూ.21వేలుకు దక్కించుకొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారినగర్ వినాయక కమిటీ సభ్యులు, స్థానికులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా తోటోత్సవం..

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:



పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి గత వారం రోజుల పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించి ఉభయ దారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం వివిధ రకాల ఆకులతో తోటోత్సవ కార్యక్రమాన్ని పలువురిని ఆకర్షించేలా నిర్వహించారు. వివిధ రకాల దేవుని బొమ్మలతో ప్రత్యేక అలంకరణ చేపట్టారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ అధిక సంఖ్యలో తోటోత్సవంలో స్వామి వారిని దక్కించుకొని కాయకర్పూరం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి కమిటీ సభ్యులు జయకుమార్, సురేష్‌బాబు, మస్తాన్‌రాజా, సముద్రాల విశ్వ, రాజా, దర్శి సుమన్, మిచ్చెర్ల సురేంద్ర, జొన్నలగడ్డ శేఖర్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు అందించారు.

## వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఎన్నిక

– అధ్యక్షులుగా గానుగపెంట రమేష్‌బాబు



బద్వేలు అర్బన్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

బద్వేలు వెటరన్స్ క్రికెటట్ అసోసియేషన్ సమావేశం ఆదివారం పలువురు క్రీడాకారులతో నిర్వహించారు. ఈ సమావేశం సీనియర్స్ క్రికెట్ క్రీడాకారులతో కలిసి బద్వేలు వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు, భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా గానుగపెంట రమేష్‌బాబు, వైస్ ప్రెసిడెంట్‌గా పెద్ది సుధాకర్, జి.సాల్మన్ బాబు, జనరల్ సెక్రటరీగా వెంకటరమణ, జాయింట్ సెక్రటరీ ఎ.శ్రీనివాసులు, ఎం.నరసింహారావు, ట్రెజరర్‌గా వెంకట శివకుమార్‌తో పాటు పలువురు ఎగ్జిక్యూటీవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బద్వేలు వెటరన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్‌బాబు, పెద్ది సుధాకర్‌తో పాటు పలువురు మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో అభివృద్ధి చేసే విధంగా నియోజకవర్గ స్థాయిలో సీనియర్ క్రికెటర్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకంతో కమిటీ అధ్యక్షులుగా, వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవడం పట్ల పలువురు క్రీడాకారులకు, కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా క్రీడల్లో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేసే విధంగా ముందుకు రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాజధాని తరలింపు రాయలసీమకు తీరని ద్రోహం

వేంపల్లె, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :



ఏపీ రాజధానిని ప్రస్తుతమున్న అమరావతి నుండి విశాఖకు తరలిస్తే రాయలసీమ ప్రజలకు శాశ్వత నష్టం, అన్యాయం జరుగుతుందని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ఆవేదన వెలిబుచ్చారు. రాయలసీమ ప్రజలకు రాజధాని అమరావతికి పోవాలంటే 8 నుండి 10గంటల సమయం పడుతోందన్నారు. అమరావతి నుండి విశాఖకు పోవాలంటే మరో 8 నుండి 10గంటల సమయం పడుతుందన్నారు. ప్రజలకు అనేక వ్యయ, ప్రయాసలు తప్పవన్నారు. ప్రస్తుత రాజధాని అమరావతి రాష్ట్రం నడిబొడ్డున అన్ని ప్రాంతాల వారికి సౌకర్యంగా అందుబాటులో ఉందన్నారు. గత 8ఏళ్లుగా ఇక్కడ నుండే పాలన సాగుతోందని, సచివాలయ భవనం పూర్తయిందన్నారు. దాదాపు 10వేల కోట్లు ప్రజాధనం ఖర్చు చేశారన్నారు. ఈ నేపథ్యంలో రాజధాని మార్పు నిర్ణయం ఒక చారిత్రక తప్పిదం అని, పిచ్చితుగ్లక్ నిర్ణయం అన్నారు. ముఖ్యమంత్రి రాయలసీమ వాసై ఉంటూ రాయలసీమకు శాశ్వత ద్రోహం చేయాలనుకోవడం దురదృష్టకరం అన్నారు. తప్పులు చేయడం మానవ సహజమని, సరిదిద్దుకోవడం విజ్ఞుల లక్షణం అన్నారు. కాబట్టి రాజధాని తరలింపు నిర్ణయం ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి సూచించారు.

## 27న సర్వసభ్య సమావేశం




గాలివీడు, సెప్టెంబర్ 24(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 27వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ అధ్యక్షురాలు పద్మావతమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శేఖర్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల స్థాయి వివిధ శాఖల అధికారులు నివేదికలతో హాజరవ్వాలని వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు. సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై చర్చించనున్నారు.


## జగన్ పతనానికి చంద్రబాబు అరెస్ట్‌తో కౌంట్ డౌను



రాజంపేట అర్బన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త

అధికారంలో ఉన్నామనే అహంతో ప్రతీకార రాజకీయాలను పరాకాష్టకు చేర్చి అరాచకాలు సృష్టిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సర్కార్‌కు అంతిమ గడియలు సమీపించాయని తెలుగుదేశంపార్టీ రాజంపేట మండల గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యనాయుడు పేర్కొన్నారు. 12వ రోజు దీక్షలో ఆదివారం మండలంలోని పార్టీ సీనియర్ నాయకులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అరెస్ట్ చేసి జగన్ తన పతనానికి తానే కౌంట్ డౌన్ చెప్పుకున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పొందూరు.కొండయ్యనాయుడు, బాసినేని వెంకటేశ్వర్లు, బాపనయ్యనాయుడు, టి.లక్ష్మీనారాయణ, ఎ.ప్రతాప్‌రాజు, అమ్మినేని వెంకటేశ్, చెంగయ్య, అరవ బాలాజి, అబూబుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒపిఎస్ సాధించేంతవరకు యుటిఎఫ్ పోరాటం ఆగదు



రాజంపేట అర్బన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించేంతవరకు యుటిఎఫ్ పోరాటం ఆగదని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకుని యుటిఎఫ్ జెండాను విశ్రాంత ఉపాధ్యాయులు ప్రతాప్, నరసింహరాజు, సుబ్బనరసయ్య, ఎల్లయ్య, గోపాలకృష్ణలు ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం విద్యారంగం వికాసం కోసం యుటిఎఫ్ అవిశ్రాంత పోరాటం చేసిందని జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రవికుమార్, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్‌రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా, ఇంకా యుటిఎఫ్ నేతలు వెంకటసుబ్బయ్య, నాగేంద్ర, పాపయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని నిమజ్జనం

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:



వినాయక చవితి పురస్కరించుకొని మండలంలో ఏడు రోజులు పాటు ఆ వరసిద్ధి వినాయకుని వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా గుడ్లవారిపల్లె బూడిద గుంటపల్లి, నందివాళ్లపల్లి, గొల్లపల్లి, లక్కిరెడ్డిపల్లి, మారుతీ నగర్, టీచర్స్ కాలనీ గంగనపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను అత్యంత వైభవంగా బ్యాండ్ వాయిద్యాల మధ్య టపాసులు పేల్చుతూ గణనాయక పూజలు నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లె మారుతీనగర్‌లో లడ్డు రూ.18వేలం పాటలో దక్కించుకున్నారు. రాత్రి 10 వరకు 3రోజుల పాటు చెక్క భజనలు, కోలాటాలు, నృత్య ప్రదర్శనల ద్వారా స్వామి వారిని ఊరేగింపు చేసి దోరి చెరువులో నిమజ్జనం చేశారు.

## శ్రీ సౌమ్యనాధసేవా ట్రస్టుకు 10116 విరాళం

నందలూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీసౌమ్యనాథ స్వామి ఆలయం వచ్చే భక్తులకు అన్నదానం చేసే కార్యక్రమానికి వీలుగా ఏర్పాటు చేసిన శ్రీసౌమ్య నాథసేవా ట్రస్టుకు యెద్దల సాయిశశ్వంత్, యెద్దల శ్రావణి వారి తల్లిదండ్రులు యెద్దల రెడ్డి, విజయ్‌శ్రీరామ్, మధుమతిల పేరుతో శ్రీసౌమ్యనాథస్వామి సేవాట్రస్టు కోశాధికారి చక్రాల రామసుబ్బన్నకు 10116 రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, సభ్యులు పల్లె సుబ్రమణ్యం, లంకయ్యగారి సుబ్బరామయ్య పాల్గొన్నారు.

## పూనా ఒడంబడిక మోసానికి 91ఏళ్లు అని ఆవేదన

పీలేరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్తః



స్థానిక మాలమహానాడు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్‌కుమార్ మాట్లాడుతూ పూన ఒడంబడిక మోసానికి 91 ఏళ్లు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆమరణ దీక్షతో అంబేద్కర్ తదితరులకు ఇష్టం లేకున్నా సరిగ్గా 88 ఏళ్ల క్రితం పూనా ఒప్పందం జరిగింది. దాని ఫలితంగానే నేటికి దళితులకు నిజమైన రాజకీయ అధికార భాగస్వామ్యం అందలేదని రాజకీయ రిజర్వేషన్లు పాక్షిక ప్రయోజనాన్నే అందించాయి. హిందువులు లేదా దళితేతరులు తమరకు అనుకూలమైన దళితులే ఎన్నికయ్యేలా చేస్తున్నారు. అవీ లేకుండా చేయాలని జరిగిన కుట్రలను అంబేద్కర్ ప్రతిఘటించడం వల్లనే ఎస్సీ. ఎస్టీలకు రిజర్వేషన్లు దక్కాయి. లేకుంటే అవకాశం దక్కేది కాదన్నారు. శతాబ్దాలుగా అణచివేతకు తరతరాలుగా వెలివేతకు గురవతున్న వర్గాలకు విముక్తిని కలిగించడంలో రాజకీయ అధికారం కీలకపాత్ర వహిస్తుందని రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ భావించారు. రాజ్యాంగపరంగా అది అక్షరాల అమలు జరిగేలా చూసేందుకు తపించారు. కానీ అంబేద్కర్ తన ఆలోచనలకు ఆచరణ రూపాన్నిచ్చే ప్రతి సందర్భంలోను కొందరు మోకాలడ్డారు. ఆయన ఆశించినది ఆశించినట్లు జరగకుండా అణగారిన వర్గాలకు ఫలితాలను అందకుండా చేయడంలో కొంత మేరకు కతులైయ్యారు. 87 ఏళ్ల క్రితం 1932సెప్టెంబరు 24న సరిగ్గా ఇదే రోజున పూనా ఒడంబడిక పేరిట దళితులకు ద్రోహం జరిగింది. ఇది రెండు విభిన్న సామాజిక వర్గాలకు మధ్య కుదిరిన ఒప్పందం అంబేద్కర్, గాంధీలు ప్రత్యర్థులుగా నిలిచి పూనాలో కుదుర్చుకున్న ఆ ఒప్పందం దుష్ప్రభావం ఫలితంగానే నేటికి దళితులకు నిజమైన రాజకీయాధికార భాగస్వామ్యం అందలేదని పూనా ఒడంబడిక ద్వారా దళిత ప్రజా ప్రతినిధులు నిజమైన రాజకీయ నిర్ణేతలుగా దళితుల పక్షాన నిల్వడానికి అడ్డుపడుతున్న అంశాలని తెలుసుకోవాలని రాజకీయ రిజర్వేషన్లు వల్ల కలిగే ప్రయోజనాలు పరిమితమైనవే అయినా అవి అంబేద్కర్ తన జీవిత సర్వస్వాన్ని త్యాగం చేసి సాధించిన హక్కులను అనుభవిస్తున్న దళిత ప్రజా ప్రతినిధులు రాజకీయ వేత్తలు ఈరోజుకైనా ఆత్మావాలోకనం చేసుకోక తప్పదని ఆవేదన వ్యక్తం చేశారు.

## జగన్ గద్దె దిగేంతవరకు తెలుగుదేశం పోరాటం ఆగదు

రైల్వేకోడూరు ఇన్‌ఛార్జి కె.విశ్వనాథ్‌నాయుడు




రాజంపేట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:

రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గద్దె దిగేవంతవరకు పోరాటం ఆపేది లేదని రైల్వేకోడూరు అసెంబ్లి ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథ్‌నాయుడు పేర్కొన్నారు. ఆదివారం చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా 12వ రోజు తెలుగుదేశంపార్టీ నాయకులు భారీ ర్యాలీతో కదం తొక్కారు. బయనపల్లె పంచాయతి నుంచి వందలాది మంది తెలుగుదేశంపార్టీ నాయకులు పచ్చ జెండాలతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. సైకో జగన్ పోవాలి... చంద్రబాబు రావాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం నిరాహార దీక్ష శిబిరంలో విశ్వనాథ్‌నాయుడు మాట్లాడుతూ తాను జైలుకు వెళ్లాలని జగన్ తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపి మితిమీరిన ఆనందం పరాకాష్టకు చేరుకుని మితిమీరిన అహంకారంతో ఉన్నారని ధ్వజమెత్తారు. ప్రజలే గద్దె దించి జగన్‌కు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర్‌నాయుడు, మాజీ మార్కెట్‌కమిటి ఉపాధ్యక్షుడు జయప్రకాష్, సీనియర్ నేతలు కమతం నాగరాజు, రవికుమార్‌చౌదరి, రాజా, న్యాయవాది రెడ్డయ్య, నియోజకవర్గ మహిళా నేత అనితాదీప్తి, బయనపల్లె మహిళా నేతలు బాలు ఇంద్రమ్మ, కస్తూరి సునీతమ్మ, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైల్వేకాలనిలోని ఆలయంలో చోరీ

నందలూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త

నందలూరు మండల రైల్వే కాలనిలో ఉన్న శ్రీ వినాయకస్వామి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ ప్రహారీగేటును పగులగొట్టి ఆలయంలో ఉన్న హుండీని బయటకు తీసుకువచ్చి అందులో ఉన్న డబ్బులను చోరీ చేసినట్లు ఆలయ పూజారి ఎస్ఐ అబ్దుల్‌జహీర్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన సంఘటన స్థలానికి చేరుకుని అక్కడున్న పూజారిని, ఆలయకమిటి సభ్యులతో మాట్లాడి పూర్తి సమాచారం తీసుకోవడం జరిగిందని అన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని ఎస్ఐ తెలిపారు.

## వైభవంగా వినాయకుని నిమజ్జన కార్యక్రమం

– అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



బద్వేలు అర్బన్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సిద్దవటం రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి వారికి గత వారం రోజుల పాటు వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, గాజులపల్లె కేశవరెడ్డి, బిజివేముల రమణారెడ్డి, మదన్, బి.శేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, వీరారెడ్డితో పాటు పలువురు గణపతి వద్ద ఉంచిన పలు రకాల ప్రసాదాలను వేలం పాట నిర్వహించారు. స్వా మి వారి వద్ద ఉంచిన లడ్డూ ప్రసాదాన్ని రూ.1.40లక్షలతో బైరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, స్వామి మెడలో వేసిన డబ్బుల దండ రూ.1.41లక్షలకు రాచంరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి, వెండి కలశం చెంబు మన్యం రాజేశ్వరి, వెండి ప్లేటు రూ.51వేలకు రామకృష్ణారెడ్డి, వెండి ఉద్ధరేణి రూ.16వేలకు జమ్మన కృష్ణారెడ్డి, వెండి దీపారాధనలు రూ.23వేలకు చెన్నుపల్లె తిరుపాల్‌రెడ్డి, వెండి కుంకుమ భరణి రూ.40వేలకు కె.సుబ్బారెడ్డి, వెండి వినాయకుని విగ్రహం రూ.1.21లక్షలకు బైరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, వెండి పూలు రూ.35వేలు ఆడిటర్ శివకిశోర్, వెండి గంట రూ.22వేలకు దేవిరెడ్డి రాజారెడ్డి, వెండి ఉంగరం రూ.15వేలకు మన్యం నాగసుబ్బారెడ్డి, వెండి వినాయకుని డాలర్ రూ.10వేలకు బైరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, చెరకు గడెలు రూ.2వేలకు ఓబుల్‌రెడ్డి, పండ్లు రూ.2500 మామిడి పాపిరెడ్డి, స్వామి వారి వస్త్రాలు రూ.5వేలకు రాచంరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డిలు వేలం పాటలో దక్కించుకున్నారు. వారికి కమిటీ సభ్యులు వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, పూలమాలలతో సత్కరించి ప్రత్యేక బ్యాండ్‌తో వారి నివాసం వరకు తీసుకెళ్లారు. అనంతరం స్వామి వారి వద్ద పలుసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వైభవంగా నిమజ్జనానికి తరలించారు.

## ఘనంగా అమ్మవారికి పూజలు

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:



మండలంలోని అనంతపురంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతపురం, ఈడిగపల్లె యలమలవాండ్లపల్లె, చౌటపల్లె గ్రామాలకు చెందిన వారు అమ్మవారికి బోనాలు సమర్పించారు. వచ్చిన భక్తులకు ఆలయ ఈవో రవీంద్రనాథ్‌రెడ్డి, ఛైర్మన్ నరసింహారెడ్డి భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారి మూలవిరాట్టును ఆలయ అర్చకులు ఆదిమూలం పెద్దయ్య, చంద్రశేఖర్‌లు ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, మార్కండేయ, నాగేశ్వరమ్మ, ఆలయ అర్చకులు రెడ్డయ్య, రామచంద్ర, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



పీలేరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్తః

కలికిరి నాలుగురోడ్ల కూడలిలో కలకడ రోడ్డు మార్గంలో వినాయక నిమజ్జనం విశ్వ, హరి, చిన్న ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సతీష్‌రెడ్డి, వేంపల్లె ఫయాజ్, వేంపల్లె బావాజా, సాయిశరణ్‌రెడ్డిలు పాల్గొని వినాయకస్వామి లడ్డూను వేలం పాట ద్వారా రూ.20,116లుకు దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో ఖాదర్‌వల్లి, సిద్దు మదన, హుస్సేన్, కిరణ్, జయప్రకాష్, భరకత్ , సైదు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చిదానందగౌడ్ మృతి

మంచి బిసి నేతను కోల్పోయాం : ఎమ్మెల్యే మేడా


రాజంపేట అర్బన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త



రాష్ట్ర రోడ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి చిదానంద గౌడ్(55) ఆదివారం మృతి చెందారు. గత రెండు నెలలుగా క్యాన్సర్ వ్యాధితో మృత్యువుతో పోరాడిన చిదానందగౌడ్ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నెల రోజుల పాటు హైదరాబాదులోను, గతనెల రోజులుగా తిరుపతిలోని ఓ ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రిలోను చికిత్స పొందినా క్యాన్సర్ నయం కాలేదు. చిదానంద మృతదేహాన్ని ఆదివారం రాజంపేట పట్టణం ఈడిగపాలెంలోని నివాసానికి తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వైకాపా నేతలు చిదానందగ నివాసానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు. చిదానందగౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిదానంద మృతికి మేడా, ఆకేపాటి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఒక మంచి బిసి నేతను కోల్పోయామని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా గౌడ సంఘం నేత మన్యం రామ్మోహన్‌గౌడ్, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్యలు వేర్వేరు ప్రకటనల్లో చిదానంద మృతికి సంతాపం ప్రకటించారు. చిదానంద అంత్యక్రియలు సోమవా రం జరుగుతాయని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్‌కు పాటూరు స్కూల్ విద్యార్థినులు ఎంపిక

నందలూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త



నందలూరు మండల పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న అమృత, సి.రూపా, సంధ్య బాలికలు మహానందిలో సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 2 వరకు జరగబోయే రాష్ట్రస్థాయి అసోసియేషన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఆదివారం ఖాజీపేట మండలం బీరం సుబ్బారెడ్డి ఇంగ్లీషుమీడియం హైస్కూల్లో ఉమ్మడి కడపజిల్లా స్థాయి ఎంపికలు జరిగాయి. ఇందులో మండలంలోని పాటూరు స్కూల్ విద్యార్థినులు ఎంపికవ్వడం జరిగిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మంచాల సుష్మిత తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు జి.మాధవిలత అభినందించి హర్షం వ్యక్తం చేశారు. సబ్ జూనియర్ అంతర్ జిల్లా పోటీల్లో పాల్గొంటారని స్కూల్ పిఇటి పి.జనార్ధన్‌రావు తెలియజేశారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంపికైన బృందాన్ని అభినందించారు.